# SAIBABA CENTRAL SCHOOL

LEARNING TO LOVE

LOVE OF LEARNING

# SCHOOL TIMES

## 2015-16

## FEBRUARY-MARCH



Affiliated to the Central Board of Secondary Education, Affiliation No: 130115,

*Saibabuji Nagar, ONGOLE - 523001, A.P*

Tel: 08592-200404, 322622, Mob: +91 91777 91798, 96423 90011

Email: info@saibabaschool.com

Website: www.saibabaschool.com www.saibabaschool.edu.in www.saibabaschool.ac.in

# Contents


From the Founder 3
Annual Day Celebrations 4
CBSE National Level Science Exhibition 11
Conversational Quiz for Kinder Garten Students 12
GoldMedal in Karate Championship 2016 13
School Level Chess Tournment by A.P. Chess Academy 14
Creative Writing 15

విద్యాసక్తి గురించి శ్రీబాబూజీ 16
వేమన పద్యాలు 17
సంగీత రసాధి దేవత మధురై షణ్ముఖ వడివు
సుబ్బులక్ష్మి 18
వేమన పద్యాలు 22
లక్ష్యం 23
పరీక్షలు 23
సందర్భం 24
పరిశుభ్రత 24
ఓటమి – విజయం 25

అల్లరి 26
మంచి మిత్రులు 26
అందమైన పువ్వులు 27
ఆంధ్రమాత 27

The Clever Horse 28
Did You Know 28
Our Earth 29
Imagine Beauty 29
Four Friends & The Lion 30
Adventure 31
Heart Touching Story 31
The Story of Love & Ego 32
Our National Bird 32
Think Big 33
India 33
My School 34
Flutter, Flutter Little Bat 34
Our Prayer 35

## *From the Founder:*
## *Sri Sainathuni Sarath Babuji*



*"We can help our children learn by igniting their love of learning through creating curiosity and a spirit of enquiry in them, an appetite for learning, a hunger for knowledge. If we can kindle this, it is enough: whether we teach them something or not, the child will learn, anybody will learn. This is the key, the formula. Into this formula everything fits that has been researched and said about teaching: inducing and infusing curiosity. If curiosity is there, observation will naturally come. You can't simply ask children to observe nature. They will observe and think, "Okay, we are observing, so what?" Because that also is simply following an instruction. Observation like this doesn't serve the purpose. First, curiosity shouldbe there. Then observation makes sense and serves the purpose".*

*"What I am saying is, we should infuse the child with a spirit of enquiry. Even when we want him to learn a particular thing, we should begin by asking a question that creates curiosity in the child's mind – like the state of mind of a scientist before he makes a discovery. Especially in the natural sciences and mathematics, where many discoveries have been made, this would be easy to implement. First, motivate the child with questions that make him puzzled about something – his mind should always be puzzled. Then start giving answers to the questions which you yourself have created. By posing questions, that make the child wonder, "what would be the answer?", interest in the answer is created. Then, when you give the answer, it is like giving food to a hungry person, not simply dumping information he won't take because it's not needed!"*

# ANNUAL DAY CELEBRATIONS

The 33rd Annual Day of the school for the academic year 2015-16 was grandly celebrated on 7 February 2016. The stage was decorated with evocative lighting and beautiful flowers. The divine images of Sri Sai Baba as well as the founder, Sri Sainathuni Sarath Babuji were on the background of the stage. There was an air of great festivity everywhere in the School. Sri C. V. Ramulu, the former Justice of the High Court, Andhra Pradesh presided as the Chief Guest, Dr. Jagadeesh, a renowned, Scientist was the Guest of honour. Besides the above dignitaries, Respected Ammagaru, Dr. B. S. Reddy, the honorary director of the School, Mrs. Yvonne Weire, Mrs. Nadja Nathan, Mrs. Alison Williams and Ms. Elise Sadler were welcomed as guests. Many parents, members of print and electronic media and the public graced the programme.





The celebration commenced with the traditional ceremony of lighting the lamp by respected Ammagaru. The dignitaries were invited on to the stage and Justice C. V. Ramulu, Dr. A. Jagadeesh and other distinguished persons lighted the lamp. Later on, the School Choir rendered the prayer song, 'Sai Rehm Nazar Karna'.





The Principal, Col. C. V. Ramanaiah presented the annual report of the School for the Academic Year 2015-16, conveying his warm greetings on the auspicious occasion to one and all. He enunciated the significant academic and co-curricular activities of the School organized during the A.Y 2015-16. He further detailed the achievements of the students during the year and unveiled the innovative academic activities and events that will be introduced in the ensuing Academic Year 2016-17.

Prizes were distributed to all the students who showed meritorious academic performance and to those who attained 100% attendance for the year 2015-2016. Trophies were awarded to the winners of the Inter-House oration, Spell-bee, Elocution, Debate, Creative Writing, Grammar Tests and G.K. Competitions.











Buddha House won the Inter-House C.C.A. Championship trophy, Einstein House secured the Sport Championship trophy, Buddha House bagged the Inter-House Academic Championship trophy and both Buddha and Einstein Houses shared the prestigious Overall Championship trophy.

Respected Ammagaru presented mementoes to the dignitaries on the stage as a token of esteem on behalf of the School. The Chief Guest, Justice C. V. Ramulu in his speech lauded the sincere efforts being made by the School in imparting quality education and achieving academic excellence besides shaping the wholesome and multifaceted personalities of the children. He recalled his memorable association with the founder of the School, Sri Sainathuni Sarath Babuji. He expressed his love and affection towards the School in his message.

Later on Dr. A. Jagadesh gave an inspiring message to one and all about the fame and uniqueness of the School. He stated that he had visited more than 50 countries all over the world as a Scientist, but nowhere he could find such a unique School like ours with all the amenities and scholostic approaches.














A cultural programme followed that captured the keen interest of the audience. The audience was spellbound by the elegant performances of the students. Groups of students sang and danced with ease and grace highlighting the mélange of Indian heritage and culture. The cultural programme began with a beautiful classical group dance 'Endaro Mahanubavulu' and was executed with brilliance. The Crazy Frogs dance and the melodious dance for the song 'Tuneega Tuneega' by the KG Students mesmerized and kept the audience in rapt attention throughout.












A group of students from 6th to 9th classes sang an inspiring English Song with a mellifluous voice, 'Together we change the World'. Class 8th and 9th students staged a message oriented skit 'Narasimha' about the effects of the over pampering of kids that drew the attention of parents.

The group dance for the Hindi Song 'Des Rangila' by Xth class girls was really awesome and exhilarated the audience. The Students exhibited their versatility by graceful body movements. The Baba song was the ultimate and outstanding performance, which filled the audience with a lot of devotional and spiritual fervor.




























The unique cultural fest came to an end with a vote of thanks offered by the Honorary Correspondent, Major Suresh Babu. It is no exaggeration to say that the marvelous performance of the children made the evening most memorable to one and all. The parents and the guests praised the staff and children for their hard work in making it a memorable performance.



## CBSE - NATIONAL LEVEL SCIENCE EXHIBITION

The CBSE conducted a national level science exhibition for all the CBSE Schools throughout India to ignite the spirit of enquiry and imagination among the students. The preliminary competitions were held at various regions. School teams selected at the regional level compete at the national level every year. The national level programme for this year was held on 8th, 9th and 10th February, 2016 at Vivekananda School, Anand  Vihar, New Delhi.

Several schools participated in the exhibition at regional level and our students participated in the programme with a lot of zeal and inquisitiveness and competitive spirit. Master G. Deepek Phaneedra Chowdary and Master Ch. S. S. Aravind Reddy of class IX were selected to participate in the National Level Science Exhibition representing our school. They selected a project on Agriculture and Food Safety. About 80 projects came under the same sub theme. The title of the project was 'A case study on the significance of organic farming with environment friendly measures of pest control using Trichoderma Viride.' Both students actively and enthusiastically participated and exhibited a commendable performance.

Mrs. T. Rajasree, Dept. of Biology of our school, guided this project. Mr. P. Sudarsan, Dept. of Physics accompanied the students on behalf of the School.







# CONVERSATIONAL QUIZ FOR KINDER GARTEN STUDENTS

A delightful conversational quiz programme was conducted for K G students on 19th February 2016 in Babuji Hall. The tiny tots took part actively in the programme and conversed quite well on the topics viz, School Activities, Birthday Party, Festivals, Shopping, Going to Beach, Cinema, Visiting relatives and Picnic. The tiny tots exhibited their fluency, confidence and body language during the programme.

The Hon. Correspondent, Major Suresh Babu and the Principal, Col C. V. Ramanayya appreciated the students for their spontaneity and ease. They felt that they indeed showcased their talent through the programme and children ought to inculcate the art of conversation right from their childhood to be good orators and win the hearts of the public in future.











## Gold Medal in Karate Championship 2016



AndhraPradesh state Karate Association organized a State level under-14 Karate Championship-2016 in Kata competition on 20th March 2016 at Market yard, Kambham road, Kanigiri. Velugoti Sai Lokesh of class VII bagged a Gold Medal for his spectacular performance in the competition. The Hon. Correspondent, Major Suresh Babu and The Principal C.V. Ramanayya appreciated him for his superlative performance.






# SCHOOL LEVEL CHESS TOURNMENT BY A.P. CHESS ACADEMY

Andhra Pradesh Chess Academy, in association with Prakasam District Chess Association organized a school level Chess Tournament on 21 February 2016 at Kendriya Vidyalaya, Ongole. Shrenik, Manikanta, Rishith of class- IV, Reshwanth of class-III and Hasini of class-II participated in the competition. Shrenik, Manikanta, Reshwanth and Hasini secured the first prizes, and Rishith bagged the second prize. Besides mementoes they were awarded merit certificates by the organisers of the tourney.



The Hon. Correspondent, Major Suresh Babu and the Principal, Col. C.V. Ramanayya appreciated the winners in the school assembly.



# CREATIVE WRITING

English & Telugu

## Poems, Essays, Stories

# పెద్దల మాట



## శరశ్చంద్రికలు

## శ్రీబాబూజీ సత్సంగాలలోని కొన్ని భాగాలు

## విద్యాసక్తి

శ్రీ బాబూజీ : పిల్లల చదువు విషయంలో ప్రీస్కూలు అత్యంత ముఖ్యమైనది. మనస్సు వికసించే ఆ చిన్నవయస్సులోనే మనం పిల్లలలో నేర్చుకోవడం పట్ల ఇష్టాన్ని కలిగించగలం. అది నిర్ణయాత్మకమైన సమయం.

నేర్చుకోవడంకన్నా కంఠతా పెట్టడం మీదనే దృష్టిపెట్టడం వలన అసలు నేర్చుకోవడం పట్లే ఇష్టాన్ని కోల్పోయిన వారిని నేను చాలామందిని చూసాను. పిల్లలు ఎలా నేర్చుకుంటారో గమనించండి, పిల్లలే కాదు మనమైనా సరే! ముందుగా పిల్లలు వస్తువుల పేర్లు గుర్తిస్తారు, ఇది కుర్చీ, ఇది టేబుల్, ఆయన ఫలానా, ఇది ఇల్లు, అది చెట్టు.... అని వస్తువులను గుర్తించి, తరువాత వారి మాతృభాషలో మాట్లాడటం మొదలుపెడతారు, అది ఇంగ్లీషు అయినా, తెలుగైనా! చిన్న పిల్లలు వ్యాకరణబద్ధంగా చక్కగా మాట్లాడతారు. అలాగని వారికి వ్యాకరణం తెలుసా? చిన్నపిల్ల దగ్గరకు వెళ్ళి, "మీ నాన్న ఎక్కడకు వెళ్ళాడు?" అని అడిగితే, "మా నాన్న ఆఫీసుకు వెళ్ళాడు", "మా నాన్న ఢిల్లీకి వెళ్ళాడు" అని చెబుతుంది. స్త్రీ, పురుష లింగభేదాన్ని (gender) జరిగిపోయిన కాలాన్ని (past tense) సరిగా చెబుతుంది. ఆమెకు అవన్నీ ఎలా తెలుసు? ఆ వ్యాకరణాన్ని ఎవరు నేర్పించారు? చుట్టుప్రక్కల వాళ్ళ మాటలు విని ముందుగా మాట్లాడటం నేర్చుకుంటుంది. ఇంకా తదుపరి వ్యక్తీకరణ అవసరం అయినపుడు, వ్రాయడం అనే విషయం వస్తుంది. కానీ భారతదేశంలో చదువు ముందు వ్రాయడంతో మొదలవుతుంది. కాబట్టి నేర్చుకొనే పద్ధతి మొత్తం తలక్రిందులుగా ఉంటుంది.

ముఖ్యమైన విషయం ఏమిటంటే చదువు నేర్చుకోవడం పిల్లలకు ఒక ఆటలా ఉండాలి, కారణం వాళ్ళ దృష్టిలో నేర్చుకోవడానికి ఏ అర్థమూ లేదు. వాళ్ళు స్కూలుకు వెళ్ళిన మరుక్షణం నుండి అక్షరాలు నేర్పిస్తారు. అసలు వాళ్ళు ఎందుకు అక్షరాలను నేర్చుకోవాలి? నిజానికి అది అర్థంలేని పని! రెండుమూడు సంవత్సరాల పిల్లలకు ఏం అర్థమవుతుంది? ముందు మనం చేసే అర్థహితమైన విషయాలపట్ల మనకు అవగాహన ఉండాలి! కాబట్టి పిల్లలకు వీటిని కాస్త అర్థవంతంగా ఉండేలా చెయ్యడానికి ప్రయత్నించాలి. అదెలా అనే విషయం టీచరు యొక్క ప్రతిభపై ఆధారపడివుంటుంది. చాలావరకు ఈ కారణంగానే విద్యావిధానం పిల్లలు నేర్చుకొనేలా చేయడంలో విఫలమవుతోంది, చాలామంది పిల్లలు చదువుపట్ల విముఖత చూపడానికి కూడా ఇదే కారణం.

వాళ్ళకు స్కూలుకు వెళ్ళడమంటేనే అయిష్టం. వాళ్ళకు వాళ్ళ టీచర్లన్నా అయిష్టమే. ఎందుకంటే టీచర్లు వీళ్ళ చేత వీళ్ళకు ఇష్టంలేని పనులు చేయిస్తారు కాబట్టి. నేర్చుకోవడాన్ని అర్థవంతంగా ప్రయోజనకరంగా మార్చడం ఎలా? మనం ప్రయోగాత్మకంగా ఆ దిశగా ప్రయత్నిద్దాం. అందుకనే ముందు నేను నేర్చుకోవడాన్ని ఇష్టపడేలా చెయ్యడం ముఖ్యమని చెప్పాను.

పిల్లలకు తమకు బోధిస్తున్నారు అనే విషయమే తెలియకుండా ఉండటం చాలా ముఖ్యమైన విషయం. ఆటలు, పాటలు, కథలు ఇలా రకరకాల మార్గాలలో చెప్పవచ్చు. చూసేవాళ్ళకు వీళ్ళు ఏమీ చెప్పడం లేదు అని అనిపించవచ్చు. "ఈ ఆటలు, పాటలు, నృత్యాలు ఏమిటి?" అనిపించవచ్చు. కానీ ఇటువంటి కార్యక్రమాల ద్వారానే పిల్లలు సహజంగా నేర్చుకుంటారు. పిల్లలు అలా సహజంగా నేర్చుకోవడమే నాకు ఇష్టం.

ప్రశ్న : ఒక తల్లిగా నా పిల్లలు చదువులో బాగా రాణించాలని నా కోరిక, పిల్లలకు అటువంటి కోరిక లేకపోయినా నాకు అలా ఉండటం సరైనదేనా?

శ్రీ బాబూజీ : మనం చిన్నపిల్లలుగా ఉన్నప్పుడు మన విషయమూ అంతేకదా. తల్లిదండ్రులు పిల్లల కోసం ఆశించేవన్నీ పిల్లలకు ఇష్టమైనవిగా ఉండవు. అప్పుడైనా ఇప్పుడైనా అది ఒక్కటే. నీ పిల్లల స్థానంలో నువ్వుండి చూడు, అప్పుడు సమస్య ఉండదు. అలాంటి కోరిక ఉండటం మంచిదే. పిల్లలు కూడా వ్యక్తులే, వారికీ ఒక వ్యక్తిత్వం ఉంటుంది, పిల్లలకు వారి గురించి వారిదైన ఒక స్వీయ ఊహారూపం ఉంటుంది. వారి కోరికలు, కారణాలు వారికి ఉంటాయి. మీకు మంచిదనిపించిన దానిని వారికి అందించడానికి మీకు సాధ్యమైనంతమేరకు ప్రయత్నించండి. మనం దాని గురించి ఎక్కువగా ఆందోళనపడాల్సిన అగత్యం లేదు అన్న ఒక్క విషయాన్ని మాత్రం గుర్తుంచుకోవాలి.

ఆగష్టు 2013 విద్యాసక్తి

## వేమన పద్యాలు

అంతరంగమందు అపరాధములు జేసి
మంచివాని వలెను మనుజు డుండు
ఇతరు లెరుగకున్న ఈశ్వరు డెరుగడా
విశ్వదాభిరామ వినుర వేమ.

పైకి మంచివాడుగా నటిస్తూ మనస్సులో చెడుగా ఆలోచించే మనిషిని గురించి యితరలకు తెలియక పోవచ్చుగాని, దేవుడికి తెలియకుండా ఉంటుందా?

రెడ్డి సేవా సమితి
వందేమాతరం ఫౌండేషన్ సౌజన్యంతో

## సంగీత రసాధి దేవత
## మధురై షణ్ముఖ వడివు సుబ్బులక్ష్మి




వర్తమానాన్నీ నిత్య నైమిత్తిక జీవన యాతనల్నీ, బరువుల్నీ, బాధ్యతల్నీ, ఒక్కక్షణంలో రసానుభూతి ఆదమరిపిస్తుంది. గాన కోకిల ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి గానం వీనుల సోకేసరికి, సరిగ్గా అలాంటి అనుభూతే కలుగుతుంది. మనం ఏ పనిలో నిమగ్నమయినా, ఏ బాధ్యతలలో మన హృదయం స్వాధీనమైనా, ఇట్టే పరవశీభూతమవుతుంది. మన జీవన సర్వస్వమూ నాదబిందు స్వరూపంలో అమనస్కయోగంతో సంలీనమై రమిస్తుంది. ఇది ఆమె అవలీలగా సాధించిన గాంధర్వ విద్యాసిద్ధి!

ప్రత్యూష సమయ నాదస్వరం వంటి కంఠనాదంతో శ్రీమతి సుబ్బులక్ష్మి గానం చేయడం ప్రారంభిస్తే శ్రోతహృదయం వియన్నదీరహస్తటాలలో విహరించనారంభిస్తుంది. దక్షిణాపథానికే గాన కోకిలగా సార్థక నామధేయంగా, నలభై సంవత్సరాలుగా యశశ్చంద్రికలలో విహరిస్తోంది. శ్రీమతి సుబ్బులక్ష్మి ఆసేతుహిమనగపర్యంతమూ ప్రసిద్ధురాలు! అంతేకాదు. ఆమె ఖ్యాతి విశ్వవ్యాప్తమైంది. భారతదేశంలోని నగరాలన్నింటా ఆమె గానం మార్మోగింది. సింహళంలో, మలయాలో, నేపాల్‌లో ఆమె గానం అనేక పర్యాయాలు శ్రోతృపర్వం కావించింది. యూరపు ఖండంలోని అనేకదేశాలు పర్యటించిందామె ఇంగ్లాండు, కెనడా, మున్నగు దేశాలలో గానం చేసిందామె! అరబ్ దేశాలలో సన్మానాలు పొందింది. ఈ విధంగా ప్రపంచమంతా ఆమె గాన కళా ప్రసూనాల అమర సురభిళంలో తన్మయత్వమనుభవించింది.

1965 లో ఆమెకు ఐక్యరాజ్య సమితి నుంచి ఆహ్వానం వచ్చింది. జనరల్ అసెంబ్లీ ఎదుట గానం చేయాలని, ఇది అసాధారణ సత్కారమని, కళాకారులందరికీ తెలుసు. అమెరికన్ ప్రజలు ఒక భారతీయ సంగీత కళాకారిణిని సన్మానించే గొప్ప అవకాశమేర్పడింది. ఆమె ఈ ఆహ్వానాన్ని సహజంగా ఆనందంతో అంగీకరించింది. ప్రయాణ సన్నాహాలు దాదాపు పూర్తికావచ్చాయి. కాని, దురదృష్టవశాత్తూ ఇంతట్లో ఇండియా, పాకిస్తాన్‌ల మధ్య యుద్ధం ప్రారంభమైంది. దానితో ఆమె ప్రయాణం ఆపుచేసుకుంది.

తన దేశం సమర జ్వాలల్లో చిక్కుకున్నప్పుడు, తాను సుఖంగా దేశాంతర్గతురాలు కావడం న్యాయం కాదని నిర్ణయించుకున్నదామె; వెంటనే తన నిర్ణయాన్ని అమెరికన్ ప్రభుత్వానికి తెలియపరచిందామె! ఆమె నిర్ణయానికి హర్షం తెలుపుతూ, మరసటి సంవత్సరం తప్పక రావలసిందిగా ఆమెకి లేఖ వచ్చింది. 1966 లో కలతలన్నీ సమసి, శాంతి పరిస్థితులేర్పడ్డాయి. ఆమె అమెరికాకు ప్రయాణమైంది. జనరల్ ఎసెంబ్లీ ఎదుట సర్వదేశాధీశుల సమక్షంలోనూ అద్భుతంగా గానం చేసిందామె.

యావత్ ప్రపంచంలోనూ ఆమెకు లభించిన అనన్య సామాన్య విఖ్యాతికి మూల రహస్యమేమిటా అని చాలామంది ఆశ్చర్యపోతూ ఉంటారు. అది కేవలం వైయక్తిక ప్రతిభా విశేషమే అనడంలో సందేహం లేదు. ఆ గాత్ర ధర్మం అనితర సాధ్యమైనది. ఆమె గానంలో అభివ్యక్తమయ్యే మధుర భావలహరి శ్రోతల హృదయాలలో ప్రతిష్ఠితమవుతుంది. ఈ కౌశలం జన్మతఃసిద్ధించినదే! సంగీత ప్రదర్శకురాలిగా సర్వాంగ శోభితమైన వరప్రసాద లబ్ది ఆమెకు సిద్ధించింది.

పికీస్వన మంజుల కలనాదంతో దేహసౌందర్యంతో రసహృదయులనామె పాలించకలిగింది.ఆమె గానం చేస్తుంటే శ్రోతలు మంత్రముగ్ధులవుతారు. సర్వాంగీణసుముదిత ధ్యానమగ్నులవుతారు.

అన్ని స్థాయిలలోనూ అవలీలగా పలికే షహనాయ్ వంటిదా గాత్ర ధర్మం కనుకనే ఆమె గానం దివ్యలోకాలనాకట్టుకుంటుంది. మానవుని రహస్య మనోవేదనలకు విడుదల కల్పించి, ప్రకంపింపచేసే శక్తి ఆమె స్వయం ప్రతిభా విశేషం. ఆమె గానం చేస్తున్నప్పుడు, ఎదురుగా కూర్చుని వినగలిగే శ్రోతలకు ఒకానొక తేజస్సు కన్నులముందు విప్పారిన అనుభూతి కలుగుతుంది. సహకార వాదకులతో కలసి గానం చేస్తున్నప్పుడు, ఎదురుగా కూర్చుని వినగలిగే అదృష్టం, ఎంతమందికి లభిస్తుంది. అప్పుడామె వేదికనీ, వేలాది ప్రేక్షక జనాన్నీ – ఆ సంఘటనని సర్వాన్నీ మరచి తనదైన మాధుర్యంలో తనే ఓలలాడుతున్న పారవశ్యం వ్యక్తమవుతుంది. ఆమెకు గానం చేస్తున్నప్పుడు, తనూ, గానమూ తప్ప తదితరమైన బాహిరస్పర్శ, స్పృహ ఏ మాత్రం మిగలదు. ఆమె పంచేంద్రియాలూ గానానికే వివశీభూతమై విముగ్ధమవుతాయి. ప్రేక్షకులను చూస్తున్నట్లున్న కన్నులకు బహిరాకృతులేమీ కనిపించవు. ఒకే ఒక్క అనంత రసహృదయ స్వరూపం, సాక్షాత్కరిస్తుంది. ఆమె సుందర నేత్రాలు భౌతికాతీత దివ్య స్వరూపాన్ని అన్వేషిస్తూ పిపాసతో కదిలిపోతూ ఉంటాయి. లౌకిక విషయాలన్నిటినీ మరచిపోతుందామె. గానపరిసమాప్తిలో వేలాది ప్రేక్షకులు హర్షధ్వానాలు కురిపిస్తున్నప్పుడు మాత్రమే ఆమె మరల ఈ లోకానికి దిగి వస్తుంది. ఆమె ముఖ మండలంలో ఒక చంద్రోదయం విరిసినట్లు సుందర దరహాసం పరచుకొంటుంది. ప్రేక్షకులకు ప్రత్యభివాదం చేస్తుంది. అరవిరిసిన పద్మంవలె, అరచేతులు ముకుళితమై కృతజ్ఞతా భావంతో నమస్కరిస్తాయి. అంతే మళ్ళీ యథాపూర్వకంగా గానవాహిని సాగిపోతూనే ఉంటుంది.

శ్రీమతి ఎమ్.ఎస్. సుబ్బులక్ష్మి 1916 లో జన్మించింది. ఆమె పుట్టిల్లు దేశంలోని గొప్ప సంగీతవేత్తలకూ, రసజ్ఞులకూ ఆలవాలమైనట్టిది. దానికి కారణం ఆమె తల్లిగారు శ్రీమతి షణ్ముఖవడివు ఆనాటి ప్రఖ్యాత సంగీతవేత్త! గొప్ప వీణావాదకురాలుగా స్థిరపడింది. కనుకనే గ్రామనామమూ, మాతృనామమూ సుబ్బులక్ష్మి పేరుకు ముందు పొడి అక్షరాలుగా అలంకరింపబడ్డాయి. పసిపాపగా ఉన్ననాటినుంచీ ఈ గానకోకిల తల్లిగారి వీణావాదనం గంటల తరబడి వింటూ గడిపే అదృష్టశాలిని అయ్యింది. నిత్యం వారింట జరిగే సంగీత చర్చలు, ఆబాల్యాదిగా ఆమె మనోవికాసానికి దోహదం చేశాయి.

శ్రీమతి సుబ్బులక్ష్మికి విద్యాగురువు తన మాతృశ్రీయే! తొమ్మిదేళ్ళ వయసులోనే తల్లి వీణాకచేరీలకు సహకార గాత్రగానం నేర్పేది! ఇట్టి కచేరీలు మద్రాసు నగరంలోనూ, పరిసర ప్రదేశాలలోనూ అసంఖ్యాకంగా జరిగాయి. ఈ తల్లీకూతుళ్ళు వేదికపై కూర్చుని గానం చేయగా ప్రేక్షకులకు  కన్నులపండువయ్యేది. సరిగ్గా తన పదవయేట, సుబ్బులక్ష్మి తన తొలి గ్రామఫోను రికార్డు ఇవ్వగలిగింది. అది ఒక భజన్. తదాది పుంఖాను పుంఖాలుగా గ్రామఫోను రికార్డుల గాన తరంగాల ద్వారా సంగీత రసజ్ఞుల హృదయాలలో స్థిరనివాసమేర్పరచుకుంది. కొన్ని కీర్తనలు ఆమె పాడిన విధానమే– వర్ధిష్ణుగాయకులకు మేలు బంతులయ్యాయి.

తన పదిహేడవ యేట త్రివేండ్రంలో ఆమె మొదటి సోలో కచేరీ చేసింది. కాలం గడిచే కొద్దీ ఆమె విఖ్యాతి ఆశాంతాల నాక్రమించింది. తీరికలేని పర్యటనలు ప్రారంభమయ్యాయి. అన్ని నగరాలు ఆమె గాంధర్వంతో ప్రతిధ్వనించాయి. సంగీతజ్ఞుల హృదయాలమె గానం గురించే ధ్యానించనారంభించాయి.

అఖిలభారత సంగీత నాట్యకారుల మహాసభ 1944 లో బొంబాయిలో జరిగింది. ఆ మహాసభలో పాల్గొనడానికి సుబ్బులక్ష్మికి ఆహ్వానం వచ్చింది. ఆమె వెళ్ళి ఆనందంతో మహాసభలో పాల్గొన్నది. సంగీత విమర్శకులూ, రసజ్ఞులూ యావద్భారత స్థాయిలో ఆ మహాసభలో పాల్గొన్నారు. ఆమె గానాన్ని విని ఎంతో ప్రశంసించారు. తమ హృదయాలలో నిక్షిప్తం చేసుకున్నారు.

అప్పుడే 'మీరా' అనే హిందీ సినిమాలో ఆమె గాయక నటిగా అభినయించే సదవకాశం ఏర్పడింది. అభినేత్రిగా ఆమె వైదుష్యం అఖిలభారత ఖ్యాతినందుకుంది. మీరాగా ఆమె పాత్రాభినయం చిరంతన స్వప్నమైన మహాగాయకి మీరాబాయినే ప్రేక్షకుల హృదయాలలో ప్రతిష్టించగలిగింది. అప్పటికే మద్రాసులో అనేక తమిళ చిత్రాలలో ఆమె నటిస్తూ ప్రేక్షకుల జేజేలందుకుంటోంది. ప్రఖ్యాత గాయకుడు, వాగ్గేయకారుడు, స్ఫురద్రూపీ స్వర్గీయ జి.ఎన్. బాలసుబ్రహ్మణ్యం (జి.ఎన్.బి) దుష్యంత పాత్ర నిర్వహించగా, సుబ్బులక్ష్మి శకుంతల పాత్ర నిర్వహించింది. శకుంతల అనే ఈ తమిళ చిత్రం అపూర్వ కళాఖండంగా రూపొందింది.అయితే హిందీ చిత్రం మీరాతో ఆమెకు అభినేత్రిగా యావద్భారత కీర్తి సిద్ధించింది. ఆ చిత్రంలో ఆమె మీరా కీర్తనలను తన గాత్రమాధుర్యంతో మాత్రమే రంగరించలేదు. కేవలం తన హృదయంతోనే ఆమె గానం చేసింది.  మనోవాక్కాయ కర్మలనేకీకృతం చేసి త్రికరణశుద్ధిగా ఆ చిత్రంలో ఆమె జీవించగలిగింది. లక్షలాదిగా ప్రేక్షకులామె గానంలో, నటనలో ఉద్రూతలూగిపోయారు. తరువాత హిందీ చిత్రం సావిత్రి లో నటించిందామె.... ప్రఖ్యాత నటి శాంతి అష్టనాయిక పాత్ర నిర్వహించగా సుబ్బులక్ష్మి నారదపాత్ర నిర్వహించి, పురుషవేషంలో సైతం తన కీర్తిని నిలుపుకోగలిగింది.

ఈ మహాగాయని గానమాధుర్యం మహాత్మా గాంధీని ఆకర్షించింది. ఒకసారి వచ్చి తనకోసం కొన్ని భజనలు గానం చేయవలసిందిగా ఆయన ఆహ్వానించారు. ఈ ఆహ్వానం ఈమె కీర్తికిరీటానికి నిజంగా తురాయే! మహాత్ముని 78 వ జన్మదినోత్సవాలలో పాల్గొనడానికీ ఢిల్లీ వెళ్ళి కొన్ని భజనలు పాడాలని నిర్ణయించబడింది. కాని, దురదృష్టవశాత్తూ, అనివార్యమైన ఇతర కార్యక్రమాల ఒత్తిడి ఆమెను కదలకుండా, చేసింది, ఆ సంవత్సరం ఆమె వెళ్ళలేకపోయింది. కొన్ని భజన్‌లు ఆకాశవాణి మద్రాసు కేంద్రంలో రికార్డు చేయబడి, ఢిల్లీకి పంపబడ్డాయి. మహాత్ముడు కోరినవి... ఆ భజన్‌లు కాదు. "హరి తుమ్‌హరో!" అనే భజన్ సుబ్బులక్ష్మి గాత్రం ద్వారా వినాలని మహాత్ముడు కోరాడు. కాని ఈమెకా భజన్ పరిచయంలేదు. మరోగాయనిచే ఆ భజన్ పాడించి, గాంధీజీకి వినిపించారు. అది విన్న గాంధీ, "మరొకరు పాడడం కాదు నాకు కావలసింది; శ్రీమతి సుబ్బులక్ష్మిపాడగా వినాలని కదా నా కోరిక!" అన్నారు. ఈ వాక్యం ఆమెకెంతో శ్లాఘనీయమైంది. తన జన్మ ధన్యమైనట్లామె భావించింది. వెంటనే ఆ కీర్తన పాఠం చేయనారంభించింది.

అక్టోబరు ఒకటోతేదీ రాత్రి ఆమె తన భర్తతో సహకార వాదకలతో చాలా పొద్దుపోయేవరకూ ఆ కీర్తన సాధనం చేస్తూనే గడిపింది. అర్థరాత్రి దాటాక, మద్రాసు రేడియో కేంద్రంలో ఆ భజన్ రికార్డు చేయబడింది. వెంటనే ఆ రికార్డు ఢిల్లీకి ప్రసారం చేయబడింది. మూడు నెలలు గడిచాయో లేదో జనవరి 30 వ తేది సాయంత్రం హిందూమత మౌఢ్య ఘాతుకుని, క్రూరాగ్ని కీలకు గాంధీజీ కన్నుమూశారు. ఆ రోజంతా ఆ భజన్ అనేక పర్యాయాలు ప్రసారం చేయబడుతూనే ఉంది!
గాంధీజీ లేని ఆ దుఃఖవాతావరణంలో, ఆయన అంతగా ప్రేమించబడిన ఆ గీతాన్ని వింటూ తానే కన్నీరు మున్నీరుగా విలపించిందామె.

పంచమ స్వరంతో రుచిర రోచిస్సుల ప్రసరింపచేసిన ఈ మహా గాయనికి భారత ప్రభుత్వం 1954 లో పద్మభూషణ్, 1975 లో పద్మవిభూషణ్, 1998 లో భారత రత్న పురస్కారాలు ప్రదానం చేసి గౌరవించింది.
మొదటిసారిగా ప్రపంచయాత్ర సాగించే సదవకాశం ఆమెకు 1963 లో లభించింది. తన సవతి కూతురు రాధతో సహా యూరోపుకు బయల్దేరింది. ఆమె గానం చేసే కచేరీలలో ఈ రాధాదేవి తాంబురా వాదనంతో సహకరించేది. ఎడింబరోలో జరిగిన అంతర్జాతీయ సంగీతోత్సవంలో ఆమె పాల్గొని విశేష ప్రశంసలు పొందింది. ఆమె చేసిన రెండు కచేరీలు ప్రపంచ సంగీతవేత్తల మన్ననలు పొందాయి. ప్రసిద్ధ దిన వార పత్రికలన్నింటా ప్రముఖంగా ఆమె చిత్రాలు ప్రచురితమయ్యాయి. ప్రశంసావ్యాసాలు ప్రకటితమయ్యాయి. ఆమె గాన మాధుర్యం భాషాపరిమితమైన సంకుచిత సరిహద్దులను అధఃకరించింది.

దీనితో ఇతర యూరోపియన్ దేశాలలో ఆమె గాన కచేరీలు ఏర్పాటయ్యాయి. రికార్డింగు కంపెనీలు కొల్లలుగా ముందుకు వచ్చాయి. బ్రిటీష్ బ్రాడ్‌కాస్టింగు కార్పొరేషను కాన్సర్టు ఏర్పాటు చేసింది.తిరిగి వస్తూ దారిలో కెయిరోలో ఆమె ఆగింది. అక్కడొక కచేరీ ఏర్పాటయింది. ప్రపంచ ప్రఖ్యాత ఈజిప్టు దేశీయ మహా గాయనీమణి ఓమ్ కుల్సుమ్ ని కలుసుకోగలగడం మహా అదృష్టంగా భావించిందామె! ఆ కలయికను తన జీవితంలో మరపురాని సంఘటనగా ప్రస్తుతించిందామె. ఓమ్ కుల్సుమ్‌తో కలిసి తీయించుకున్న ఫోటోను తన జీవితంలో ప్రధాన ఘట్టాలను చూపే ఫోటో ఆల్బమ్‌లో భద్రపరచుకొంది.

అదృష్టం అన్ని విధాలా ఆమెని వరించింది. కీర్తి శిఖరాలు తమంత తాముగా వెదుక్కుంటూ వచ్చి ఆమె పాదాలను చుంబించాయి. ధనరాశులామె ప్రసన్న వీక్షణాల కోసం పడిగాపులు పడ్డాయి. ఐనా ఆమె అన్నింటా నిర్లిప్త వైఖరినీ అలవర్చుకుంది. ఐహిక లంపటాల పట్ల ఉదాశీనతే అవలంభించింది. ఆమె గానాన్ని స్వీయ ధనార్జన కోసం కాక – ప్రజాసంస్థల సహాయార్థం వినియోగించింది. ఆమె ఉచితంగా, ఉదారంగా కచేరీలు జరిపి సంపాదించిన ధనరాశులతో ఎన్నో సంస్థలు అభివృద్ధిపొందాయి.
ఆమె సహాయం పొందని ప్రజాసంస్థలే ఈ దేశంలో లేవనడం సహజోక్తి. తాను స్వయంగా తన నిధులనుంచి విరాళాలిచ్చింది.
ఆమె గాన కచేరీల ద్వారా వివిధ సంస్థల సహాయార్థం సంపాదించిన సొమ్ము ఇంతవరకూ ఉజ్జాయింపుగా, లెక్కలు వేస్తే 47 లక్షల రూపాయలైందని 1968 లో శ్రీమతి డాలీరజ్వీ రాసింది. కస్తూర్బా, గాంధీజీ సంస్మరణ నిధులకు ఆమె లక్షలాదిగా ధనసేకరణ చేసి, ఇచ్చింది. కమలా నెహ్రూ మెమోరియల్ హాస్పిటల్ ఫండుకు ఆమె కొన్ని లక్షలిచ్చింది.

మద్రాసులోని అనేక అనాథ శరణాలయాలామె ధన సహాయంతోనే వర్థిల్లాయి. పాఠశాలలు, ఇనిస్టిట్యూట్సు, హోములు వంటివెన్నో సంస్థలు ఆమె చల్లని సహాయంతో పెరిగాయి.

శ్రీమతి సుబ్బులక్ష్మిని సన్నిహిత బంధుమిత్రులు 'కుంజమ్మ' అని చనువుగా పిలుస్తారు. సన్నిహితులతో ఆత్మీయంగా వ్యవహరిస్తుంది. ఆమె ఎంత సౌందర్యాధిదేవతో, అంతనిరాడంబరజీవి. నిరంజన అరవింద శోభాసదృశమామె శరీర వర్చస్సు. తల నిండుగా పూవులు పెట్టుకుని, తళతళలాడే కంజీవరం పట్టుచీర కట్టుకుని సభావేదికపై కూర్చుంటే ఆమె కేవలం గంధర్వకామినివలె మెరిసిపోతూ ఉంటుంది. ముదురు రంగు జరీ చీరలంటే ఆమెకిష్టం. ఆమె సదా శోభనదేవతలా దివ్యానుభూతినిస్తుంది.
ఏభయి ఎనిమిదేళ్ళ వయస్సు, అంతకన్న సుదీర్ఘమైన యశఃకాంతి.. కాలం తన కర్కశ పాదముద్రలు వేయకపోలేదు.. కాని, వయసుతో వాడని సౌందర్యమామెది. ఒక సౌందర్య స్రోతస్విని ప్రవహించిన నీటి జాడలు దర్శనమిస్తున్నాయి. ఆమెకు సంగీతం తప్ప, అన్యథా ధ్యాసే లేదు. దేనిపట్లా ఆసక్తిలేదు. దేనిపైనా అభిలాష లేదు. ఆమె ఇరవై నాలుగు గంటలూ సంగీతం గురించే ధ్యానిస్తూ గడుపుతుంది. గొంతెత్తిపాడని సమయాలలో లో గొంతులో హమ్ చేస్తూ సంగీత నవ పథాల నన్వేషిస్తూ కాలక్షేపం చేస్తుంది. ఆమె మనసు ఏ ఇతర పని పాటల యందు నిల్వదు. ఈ లౌకిక ప్రపంచంలో సౌఖ్య సాధనలో విజయాల కోసం ఆమె సంగీతాన్ని వినియోగించలేదు. ఆమెది జీవిత ధ్యేయం. చిరంతన తపస్సు ఆమె మోక్షమార్గాన్ని నాదోపాసన ద్వారానే సుసాధ్యం చేసుకుంది. సుబ్బులక్ష్మికి సంగీతమొక్కటే జీవనభర సందేశం. అదే ఆమెకు ఆనంద సంకాశం సంగీత తపఃఫల సిద్ధితో ఆమె జీవితం ధన్యతరమైంది.

డా॥ ఆవంత్స సోమసుందర్ (కవి, విమర్శకుడు)
సెప్టెంబర్ – 2015
మిసిమివారి సౌజన్యంతో

## వేమన పద్యాలు

అప్పులేని వాడె అధిక సంపన్నుడు
తప్పులేని వాడు ధరను లేడు
గొప్పలేని బుద్ధి కొంచెమై పోవురా
విశ్వదాభిరామ వినుర వేమ.

అప్పుచేయనివాడె గొప్ప సంపదగలవాడు. తప్పుచేయని వాడు లోకంలో లేడు.
అలాగే గొప్పతనం లేని తెలివి కొంచెమై పోతుంది.

రెడ్డి సేవా సమితి
వందేమాతరం ఫౌండేషన్ సౌజన్యంతో

# లక్ష్యం

ప్రతి మనిషికి జీవితంలో ఏదో ఒక లక్ష్యం ఉంటుంది. లక్ష్యాన్ని చేరాలంటే ఎంతో ప్రయాస పడాల్సి ఉంటుంది. లక్ష్యాన్ని సాధించే సమయంలో ఎన్నో అడ్డంకులను అధిగమించాల్సి వస్తుంది. వాటికి భయపడి లక్ష్యాన్ని దూరం చేసుకోరాదు. మన లక్ష్యాన్ని సాధించడానికి కావలసిన ఏకాగ్రత, ఆత్మవిశ్వాసం, శారీరక శక్తి ఉండాలి. మన దృష్టి ఎప్పుడూ లక్ష్యం పైనే ఉండాలి. అర్జునుడు పక్షికి బాణం గురిపెట్టినప్పుడు ఎలాగైతే పక్షి కన్ను మాత్రమే కనిపించిందో అలా మనం కూడా ఏ పని చేసినా లక్ష్యం పైనే పూర్తి దృష్టి ఉంచాలి. ఎవరైతే భయపడకుండా, సహనంతో, సమయస్ఫూర్తితో, చాకచక్యంగా వ్యవహరిస్తారో వారు మాత్రమే అంతిమ లక్ష్యాన్ని చేరుకుంటారు.

ఉదాహరణకు, భారతదేశానికి స్వాతంత్ర్యం తీసుకురావాలనేది గాంధీగారి లక్ష్యం. గాంధీజీ ఎప్పుడూ స్వాతంత్ర్యంకోసం కలలు కనేవారు. మధ్యలో ఎన్నో అవాంతరాలు ఎదురయ్యాయి. బ్రిటీష్ వారు భారతీయులను చంపడం, గాంధీజీని జైలులో పెట్టడం, ఇలాంటివి ఎన్నో జరిగినా, తన లక్ష్యం నుండి ఆయన దృష్టిని మరల్చుకోలేదు. అందుకే స్వాతంత్ర్యాన్ని సాధించారు. ఒకవేళ గాంధీజీ భయపడి వెనుకడుగువేసివుంటే, మనం స్వతంత్రులం అయ్యేవాళ్ళంకాదు. లక్ష్యాన్ని గురించి చదివారు కదా! ఇకనైనా మనందరం లక్ష్య సాధనా మార్గం వైపు పయనిద్దామా!



ఎమ్. దీపికా భవాని, 7వ తరగతి,
టులిప్స్, 2752

# పరీక్షలు

పరీక్షలకాలం అందరూ భయపడుతూ చదువుతూ ఉంటారు. కొంతమంది ..... ఏంది చదివేది? ఎలాగైనా వ్రాసి, పాసవచ్చు అని అనుకుంటూ ఉంటారు. కొంతమంది ప్రక్కవారి దాంట్లో చూసి వ్రాయడానికి కూడా సిద్ధపడతారు. అలా చేయడం మంచిది కాదు. ఎంతో మంది గొప్పవాళ్ళు కష్టపడి చదివిపైకి వచ్చారు. వాళ్ళలో గాంధీగారు ఒకరు, వారు చాలా నిజాయితీపరులు. వారు విద్యార్థిదశలో పరీక్ష వ్రాస్తున్నప్పుడు వారి ఉపాధ్యాయుడు ప్రక్కవాడిని చూసి వ్రాయమన్నా గాంధీగారు వ్రాయలేదు. ఇలాంటి వారి జీవిత చరిత్రలు చదివితే మనం ఎలా ఉండాలో తెలుసుకోవచ్చు, నేర్చుకోవచ్చు.

కాబట్టి మీరుకూడా నిజాయితీగా ఉండి పరీక్షలకాలంలో కష్టపడి చదివి, వ్రాసి, మంచి ఫలితాలను పొందండి.



డి.చందన, 5వ తరగతి,
డెఫోడిల్స్, 3044

# సందర్భం



జె. మంజు, 6వ తరగతి,
ఆర్కిడ్స్ 2642

నా స్నేహితురాలి పేరు చారుహాసిని. పేరుకు తగ్గట్టుగానే ఎప్పుడూ నవ్వుతూ ఉంటుంది. అయితే సందర్భానుసారంగా నవ్వాలని మాత్రం తెలియదు. ఎలాపడితే అలా నవ్వి, నవ్వులపాలౌతూ ఉంటుంది. అలా ఉండకూడదని ఎన్నో సార్లు చెప్పాను. కాని, తన ప్రవర్తనను మార్చుకోలేదు. ఒకసారి, మా టీచరుగారు పాఠం చెపుతూ ఉన్నారు. అందరూ శ్రద్ధగా వింటున్నారు. ఇంతలో పెద్దగా 'నవ్వు' వినిపించింది. టీచర్ పాఠం చెప్పడం ఆపివేశారు. అప్పుడు అందరికి ఇబ్బంది కలిగింది. కారణం అడిగితే సమాధానం చెప్పలేదు. టీచర్ గట్టిగా మందలించి, వివరించి చెప్పారు. అప్పటినుండి హాసినిలో మార్పువచ్చింది. 'నవ్వు' అనేది మనిషి ఆరోగ్యానికి సూచిక. నవ్వడం ఒక భోగం. నవ్వకపోవడం ఒక శాపం అన్నారు. అందుకే "నవ్వుతూ బతకాలిరా తమ్ముడూ" అన్నాడో కవి. అంటే పెద్దగా నవ్వడం కాదు. వెకిలిగా నవ్వడం అంతకన్నా కాదు. నవ్వులో అనేక రకాలు ఉన్నాయి. చిరుహాసం, మందహాసం, దరహాసం ఇలా ఎన్నోరకాలు ఉన్నాయి. సందర్భోచితంగా నవ్వడం వల్ల ప్రమాదం రాదు. అపార్థం చేసుకోరు. "నవ్వు నాలుగు విధాలా చేటు" అనే సామెత కూడా ఉంది. ఒక్కొక్కప్పుడు ఈ నవ్వు అనేక అనర్థాలకు దారితీస్తుంది. కాబట్టి వెకిలి నవ్వు, ఎగతాళి నవ్వులు పనికిరావు. ఎల్లప్పుడూ చిరునవ్వు చిందిస్తూ ఎదుటివారి మనస్సు నొప్పించకుండా హాయిగా కాలం గడపాలి. లేకపోతే పై మాదిరిగా అవమానం పాలౌవ్వాల్సివస్తుంది.



# పరిశుభ్రత



కె. శృతి, 7వ తరగతి,
డెఫోడిల్స్, 3307

మా ఇంటి ప్రక్కనే రామారావు అంకుల్ ఉండేవారు. ఆయన ఉద్యోగస్తుడు. వాళ్ళ ఇంట్లోని చెత్తను చెత్తకుండీలలో వెయ్యకుండా రోడ్లమీద, కాలవల్లో వేసేవారు. అలా చెయ్యవద్దని ఎవరు చెప్పినా వినేవాడుకాదు. ఇలా చాలా రోజులు గడిచాయి. వానాకాలం వచ్చింది. జోరుగా వానలు కురిశాయి. అప్పుడు ఆ అంకుల్ కాలవల్లో పడవేసిన చెత్తపేరుకుపోయి, నీటిప్రవాహం ఆగిపోవటం వల్ల, రోడ్ల మీదకు మురికి నీళ్ళు ప్రవహించాయి. అలా నీళ్ళు రావడం వలన ఆ ప్రదేశం అంతా దుర్వాసన, రోగకారక క్రిములు చేరాయి. పైగా ఆ ప్రదేశం అంకుల్ వాళ్ళ ఇంటికి దగ్గరగా ఉండటంతో ముందుగా వారి పిల్లలు అనారోగ్యానికి గురి అయ్యారు. దీనితో చెత్తను చెత్తకుండీల్లో పారవేయడం ప్రారంభించారు రామారావు అంకుల్, కాబట్టి అందరూ కేవలం మన ఇంట్లోనే కాకుండా మనచుట్టు ఉన్న వాతావరణాన్ని కూడా పరిశుభ్రంగా ఉంచాలి. దానికి ముఖ్యంగా మనలో మార్పురావాలి. మన ఇంటికి కొంచెం దూరంగా ఉందని చెత్తకుండీలో చెత్తవేయడానికి బద్ధకించవద్దు. పరిశుభ్రతను పాటిద్దాం. మన చుట్టు ఉన్న ఆవరణలను కాపాడదాం.

# ఓటమి - విజయం

క్లాస్‌రూమ్ అంతా గోలగోలగా ఉంది. టీచర్ ఇంకా రాలేదు. పిల్లలంతా మాట్లాడుకుంటూ. ఆడుకుంటున్నారు. కానీ క్లాస్‌రూమ్‌లో చివరి బెంచీలో బాల దిగులుగా కూర్చొని ఉంది. ఎవరితోనూ మాట్లాడటం లేదు. రెండు రోజులనుంచి తను అలాగే ఉంది. ఇదంతా స్నేహ గమనించి, బాలను ఎందుకు అలా ఉన్నావు అని అడిగింది. వెంటనే బాల కళ్ళలో నుంచి నీళ్ళు జాలువారాయి. బాల తననుతాను తమాయించుకొని, ఈ సారి నాకు చాలా తక్కువ మార్కులు వచ్చాయి. ఎప్పుడూ అలా జరగలేదు. ఆ విషయం నన్ను బాగా బాధిస్తుంది. నీకు ఎప్పుడు మార్కులు తక్కువ వచ్చేవి కదా, ఈ సారి నీకు మంచి మార్కులు వచ్చాయి. నీ విజయరహస్యం ఏమిటి? అప్పుడు స్నేహ చెప్పటం మొదలు పెట్టింది. నువ్వు చాలా సమయం ఏడవటానికే వృథా చేస్తున్నావు. ఓడిపోతే ఓడిపోయావు కానీ, ఓడిపోయినందుకు ఆత్మవిశ్వాసాన్ని కోల్పోకూడదు, ప్రతి ఒక్కరి జీవితంలో ఓటమి అనేది ఉంటుంది. వాళ్ళు కనుక ఇలా బాధపడుతూ కూర్చుంటే ప్రయోజనం ఉండదు. ఎందుకు ఓడిపోయామనేది ఆలోచించాలి. మన ఓటమికి వెనుక ఉన్న కారణం తెలుసుకోవాలి. మనం ఏం తప్పులు చేశామో తెలుసుకోవాలి. మళ్ళీ ఆ తప్పులు చేయకుండా చూసుకోవాలి. అప్పుడే మనం విజయాన్ని సాధించగలము. మన జీవితంలో ఎదురైన ప్రతి ఒక్క ఓటమి మనకు ఒక పాఠాన్ని నేర్పుతుంది. ఓటమి విజయానికి దారి చూపుతుంది.

ఇదంతా విని బాలకు తను ఇప్పటివరకు చేసిన తప్పు అర్థమైంది. ఇంక సమయం వృథా చేయకూడదనుకుంది. స్నేహ మాటలు స్ఫూర్తిగా తీసుకొని, తన ప్రయత్నం తను చేసింది. తరువాత పరీక్షల్లో బాల, స్నేహ ఇద్దరు ప్రథమ స్థానాన్ని పొందారు. బాల ఆనందంగా స్నేహతో ఇలా అంది. నువ్వు చెప్పింది నిజమే. ఓటమి మనకు విజయానికి దారి చూపుతుంది. కాబట్టి అందరూ దీనిని గమనించి జాగ్రత్తపడి, సమయాన్ని వృథాచేసుకోకండి.



వి.సేవితలాస్య, 7వ తరగతి,
డెఫోడిల్స్, 2786



# అల్లరి

నేను తుంటరి పిల్లవాణ్ణి. బాగా అల్లరి చేస్తాను. నేను చేసే అల్లరికి ఇంట్లోవాళ్ళు, నా పాఠశాలలోని టీచర్లు, నా మిత్రులకు కూడా విసుగు పుట్టేది. పైగా చదవడం, వ్రాయడం అంతంతమాత్రమే. నేను చేసే చేష్టలకు ఇంకొకరైతే కొట్టేవారేమో, కాని మా పాఠశాలలో అసలుకొట్టరు. మా టీచర్లకు కోపం వస్తే గట్టిగా మందలిస్తారు. ఆ మందలింపులో చదువుకునే పిల్లలు ఈ వయస్సులో ఎలా ఉండాలో, ప్రక్క వాళ్ళతో ఎలా ప్రవర్తించాలో, మాట్లాడాలో ఎన్ని సార్లు చెపుతుంటారో! అయినా వినేవాడిని కాదు. ఒకసారి మా టీచర్‌గారు, నేను చేసే పనులన్నింటిని మా తల్లిదండ్రులకు చెప్పారు. వారు నాగురించి విని చాలా బాధపడ్డారు. అలా బాధపడటానికి కారణం నేనే కదా అని అనుకున్నాను. ఇంక ఎప్పుడూ ఇలాంటి పనులు చేసి, మా తల్లిదండ్రులను బాధపెట్టకూడదని నిర్ణయించుకున్నాను. మా టీచర్లు, మా తల్లిదండ్రులు చెప్పిన మాటలను విని, మా తల్లిదండ్రులకు మంచి పేరు తేవాలని ఉంది. కాబట్టి పిల్లలు నాలాగా, తుంటరి పనులు చేసేవారు, నా కథను గుర్తుకుతెచ్చుకోండి.



ఓ.వి.సాయి.సందీప్, 7వ తరగతి,
టులిప్స్, 2228

# మంచి మిత్రులు

హాయ్ నేస్తాలు! అందరికి ఒక ప్రాణస్నేహితుడు లేదా స్నేహితురాలు ఉంటారు. అలాగే నాకు కూడా ఇద్దరు ప్రాణస్నేహితులున్నారు. వారి పేర్లు రాధ, శ్రీ. నాకు రాధలో నచ్చిన విషయాలు ఏంటంటే తను అందరితో కలిసిపోతుంది. అందరికి సహాయం చేస్తుంది. ఎప్పుడూ గొడవపెట్టుకోదు. చాలా బాగా చదువుతుంది. నేను తననుండి ఇలాంటి విషయాలను గ్రహించి నేర్చుకున్నాను. ఇంక 'శ్రీ' విషయానికి వస్తే తను నిజాయితీపరురాలు, అందరికి సహాయం చేస్తుంది. చాలా బాగా ఆటలు ఆడుతుంది. నాకు ఇలాంటి లక్షణాలు ఉన్న మిత్రులు దొరకడం నిజంగా నా అదృష్టం. కాబట్టి నా తోటి మిత్రులందరు ఇలాంటి మిత్రులతో స్నేహంచేసి, భవిష్యత్తులో మంచి పేరు తెచ్చుకోవాలని ఆశిస్తున్నాను.



ఎన్. వేదశ్రీ, 7వ తరగతి,
డెఫోడిల్స్, 3304

# అందమైన పువ్వులు

మా టీచర్‌గారు నన్ను ఒక ఆర్టికల్ వ్రాయమని అడిగారు. నాకైతే ఒక్క ఆలోచన కూడా రాలేదు. తీవ్రంగా ఆలోచించగా నాకప్పుడు గుర్తుకొచ్చారు మా చిట్టిపొట్టి చిన్నారులు. నా చిన్నారి మిత్రుల్ని గూర్చే వ్రాయాలనిపించింది. అందుకే వారి గురించి ఇలా నామనస్సులోని భావాలను వ్యక్తపరుస్తున్నాను.

తామరాకుల మీద స్థిరపడ్డ కోమలమైన నీటి బుడుగల వంటివారు. భూమి మీదకు దిగిన నక్షత్రాలు, నిన్నటికి రేపటికి మధ్య సేతువులు, వికాశవీచికలు, శాంతికిహేతువులు, నిస్వార్థప్రేమను పంచువారు, అందమైన పువ్వులు మకరందాన్ని ఆస్వాదించు సీతాకోక చిలుకలు, రేపటికోసం వేచిచూసే చీకటి కిరణాలు, వీరుగోరంత దీపాలే కావచ్చు, కాని ఏదో ఒక నాటికి కొండంత వెలుగై చీకటిని పారద్రోలుతారు. మురళికి వీణానాదం వంటివారు, జీవితపు సంగీత గమకాలు, మదిలో మెదిలే అమాయకపు చూపులు, చిలిపి తనానికి చిహ్నాలు, నవ్వించే మాటలు, కన్నీళ్ళు తెప్పించే ఆనందాలు, మైమరిపించే జ్ఞాపకాలు, కార్మికుని పనితనం వంటివారు, పండుగ పరిమళాలు వంటివారు, చూడడానికే బుడుగులు, కదిలిస్తే చిచ్చురు పిడుగులు వీరే మా ముద్దు ముద్దు మాటల, బుడి బుడి అడుగుల బుడుగుల. చిచ్చర పిడుగులు వారే మా సాయిబాబా సెంట్రల్ స్కూలు చిన్నారులు.

మా సాయిబాబా సెంట్రల్ పాఠశాల చిన్నారులకు ఈ మాటలు అంకితం.



కె. భరధ్వాజ్, 10 వ తరగతి

ఐరిసెస్ 1732

# ఆంధ్రమాత

ఆశయాల ఆచరణలో
అలముకున్న అంథకారాన్ని
తొలగించే మాతవై!
అనాచారమును అరికట్టి
అన్యాయాలను, దౌర్జన్యాలను
అంతమొందించే అనురాగదేవతవై!

అహం, అసూయలను పారద్రోలి
అనురాగ సీమలో అందాలమాలవై
ఆకాశవీధిలో అందాల జాబిల్లివై
వర్థిల్లి, శుభాలను చేకూర్చు ఓ ఆంధ్రమాత!



ఎన్. హిమశ్రీ, 10వ తరగతి,

డెఫోడిల్స్, 1792

# The Clever Horse

A horse came everyday to a lake to eat fresh green grass.

One day while he was grazing, a hungry wolf came there. He saw the horse and greedily crept behind him.

The horse saw him. He did not lose heart as he was very clever. He started thinking what to do. He started jumping about on three legs, lifting one of his hind legs.

The wolf was amazed to see the horse on three legs. He came near to the horse and asked "Friend horse , why are you jumping about on three legs?"

The horse said in a sad voice, "My friend, a thorn has pierced one of my hind legs. I cannot bear the pain. Can you suggest, how to take out the thorn?"

The wolf was happy, he thought, Ah! I have now got a good opportunity, to kill the horse. He said, "Friend horse ! Do not worry. I will pull out the thorn from your leg. You will not have the pain any longer."

As he sat down calmly to take out the thorn, an unexpected thing happened. The horse kicked the wolf with all his might. The kick of the horse was so hard that the poor wolf was flung high up in the air and with a bang he came down on the earth.

With lot of pain the wolf limped back in to the forest. The clever horse saved himself

Moral: Our wisdom helps in overcoming all dangers.



B. Khyathi, Class: V Daffodils
Adm. No. : 3238



P. Seswitha, Class: III Irises
Adm. No 3351

## Did you know



- Dinosaurs were wiped out by volcanoes that erupted about 65 million years ago?
- About 10,000 earthquakes occur every year, of which only a few cause damage?
- Over 2000 thunderstorms occur in the worlds every day?
- A new star is born every 20 days?
- There are many stars which are 1000 times bigger than our sun?

# OUR EARTH

Earth is the planet we live on. It is the third planet from the sun in our solar system. It is the only planet known to have life on it. The Earth was formed around 4.5 billion years ago. It is one of four rocky planets in the solar system. The other three are Mercury, Venus, and Mars.
The large mass of the sun makes the Earth move around it, just as the mass of the Earth makes the Moon move around it. The Earth also turns around in space, so different parts face the sun at different times. The Earth goes around the sun once (one 'year') for every 365 ¼ times it turns all the way around (one 'day')
The Moon goes around the Earth about every 27 1/3 days. As the Earth goes round the sun at the same time, the changing light of the Moon takes about 29 ½ days to go to dark again, That is where the idea of " month" came from, However, now most months have 30 or 31 days so they fit it on one year.

The Earth is the only planet in our solar system that has large amount of liquid water. About 71% of the surface of the Earth is covered by oceans. Because of this, it is sometimes called the "Blue planet" which is the home to millions of species of plants and animals.



P.Priyanka, Class: V Orchids
Adm. No: 2649

# Imagine Beauty

Imagination is the beginning of creation.
You imagine what you desire
Then you can create what you want.





Ch. Varun Chowdary,
Adm. No.: 3277, VI Tulips

# Four Friends and The Lion

Once there were four friends who lived in a village. Three of them were highly learned but lacked common sense. The fourth was not so learned but he was more practical than his three friends.

One day, they set off to a far off city to make their fortune. On their way through a forest they found a heap of bones. On seeing them, one of the learned friends said, "Oh! these are the bones of a lion. With the help of my learning, I can set the bones into a perfect skeleton of the lion".

The second said, "My learning can fill the skeleton with flesh, blood and cover it with the skin".
The third learned friend said, "Well, I can breathe life into the dead animal".


The uneducated friend shouted, "Don't bring the lion back to life. He will kill us once it is alive".

But the three did not heed his wise advice. They were bent upon showing off their learning to one another. The fourth friend ran and climbed up a tall tree at a distance.

In the meanwhile, the first friend joined the bones together, into a skeleton. The second filled the skeleton with flesh and blood and covered it with the lion's skin. The third breathed life into it. As soon as the Lion came to life, he killed the three friends in a wink of an eye. The fourth friend's sound common sense and practical wisdom helped him to escape from death.

Moral: It is better to exercise caution than to be adamant.





B. Khyathi, Class: V Daffodils
Adm. No. : 3238




Life is an adventure
There are rocks while you are climbing a mountain
Consider the mountain is your life and the rocks are your problems;
overcome them.
Adventures are risky but precious
Adventures are deadly but lovely
Love adventure and live in adventure



Ch. Sri Lakshmi, VII Irises
Adm. No: 2095



K. Amrutha, IX Daffodils
Adm.no. 2356

## Heart Touching Story

An old man took his phone to a repair shop. Technician said , “Nothing is wrong with your phone.” Old man said, “Then, why don’t my children ever call me?”

(Read again and again until you understand)

# The Story of Love and Ego


Once upon a time there was an island where all the feelings lived together. One day there was a storm in the sea and the island was about to get drowned. Every feeling was scared but love made a boat and asked all the feelings to board the boat to escape from the island. Every feeling boarded the boat except one feeling. Love got down to see who it was. It was Ego. Love tried and tried but Ego wasn't moving. Meanwhile the water was rising. Everyone asked love to leave him and come back, but the Love was born only to love. At the end all the feelings escaped but love died with Ego on the island.

Moral: Love dies because of Ego.



M. Bhavana, VIII Orchids
Adm.no. 3692

# OUR NATIONAL BIRD



The peacock, the national bird of India, is a colourful bird, with a fan – shaped crest of feathers, a white patch under the eye and a long slender neck. The male of the species is more colourful than the female, with a glistening blue bosom and neck and a spectacular bronze – green tail of around 200 elongated feathers. The female is brownish, slightly smaller than the male and lacks the tail. The elaborate courtship dance of the male, fanning out the tail and preening its feathers is a gorgeous sight.



V. Meghana, VI Irises
Adm. No: 2175

## Think Big



Road has speed limit
Bank has money limit
Exam has time limit
Tower has height limit
But thinking has no limit
So think big and achieve big.



S.Abhiram, III Irises
Adm.no. 3169

## India



1. The first Indian woman to climb Mount Everest
   Bachhendri Pal
2. The First Indian Air Force Officer to get Paramaveera Chakra
   Nirmal Jit Sekhon
3. The First Muslim president of India
   Dr. Zakir Hussain
4. The First Indian lady to become "Miss World"
   Rita Faria
5. The First Indian to win the Nobel Prize
   Rabindra Nath Tagore
6. The First Woman Ambassador of India.
   Miss C.B. Muthamma
7. The First Indian Woman to climb Mount Everest twice.
   Santosh Yadav



A. Nitya Sree, Class: VII Tulips
Adm. No: 3064

# My School

It's the loveliest place
Paradise of fun
Treasure of knowledge
Abode of learning
World of friends
Place for new life.



Ch. Vyshnavi Priya,VII Irises
Adm.no 3470

# FLUTTER , FLUTTER LITTLE BAT



Ch. Sai Likhitha,VIII Irises
Adm.no.3682

Flutter, flutter little bat
How I wonder where you're at
Swooping through the darkest night
You find your way without light
Flutter, flutter little bat
How I wonder where you are at

# OUR PRAYER

*May my mind be always given to the spirit of enquiry*
*and learning;*
*I'll never let my eye of reason be blinded*
*by dry and dead habit and superstitions;*
*I do not let my mind be subject to narrow and ugly prejudices*
*of class, caste, creed, religion and nationality;*
*I love my country and strive to realize the ideal of being*
*a world-citizen;*
*I always act toward others, as I desire them to act toward me;*
*I do nothing that will bring discredit*
*on myself, my teachers or my fellow pupils.*
*May my mind be without fear and my head always held high;*
*I will strive at all times to keep my school a lovely and*
*happy place,*
*so that all of us may be proud of it.*
*This is my solemn pledge and soul's prayer!*

THE HOLISTIC SPIRIT OF SAIBABA CENTRAL SCHOOL .... MAKES WINNERS IN LIFE!!

## MASTERING ENGLISH

- Spoken English compulsory in school from 1st standard
- Reading a book every 15 days from 5th Class onwards
- Many Creative writing tasks given – poems, essays and stories
- Compulsory public speaking in class and assembly
- Hundreds of exercises in English Grammar
- Appreciation of literature through real comprehension
- Mastering advanced vocabulary in English through sentence making with each word

## MASTERING SCIENCES, SOCIAL AND MATHS

- Conceptual teaching with real life connection in sciences, social sciences and maths
- Summary writing in all topics in all subjects
- Reading textbook and writing answers to questions based on every paragraph from each chapter as revision
- Projects and model making in sciences and social sciences
- Hundreds of exercises in speed maths with monthly tests
- Advanced problem solving in Maths , Physics and Chemistry

## PERSONALITY DEVELOPMENT

- Value education classes through reading and discussion
- Active singing, drama and dance clubs
- Ethics club to develop ethical values
- Adventure trips and field trips
- Active games
- Green brigade for environmental awareness
- Inspiring , motivating and caring for each child through real counselling and monitoring and inculcating self discipline with love

## MASTERING OTHER LANGUAGES

- Deep appreciation of Telugu literature, practice in writing and mastering advanced vocabulary through making sentences
- Easy learning of Hindi through continuous practice by using the language in spoken and written form and getting corrected.